# దేశవ్యాప్తంగా సరఫరా చైన్ విస్తరించడం ద్వారా భారత్‌కు పండుగ ఆనందాన్ని తీసుకువచ్చిన ఫ్లిప్‌కార్ట్

- దాదాపు 3వేలకు పైగా సదుపాయాలతో తుది మైలు చేరికను విస్తరించడంతో పాటుగా టియర్ 3 మరియు ఆపైన నగరాలలో కూడా ఉనికిని బలోపేతం చేసింది
- మౌలికవసతుల విస్తరణ నూతన జీవనోపాధి అవకాశాలకు మద్దతునందించడంతో పాటుగా మార్కెట్‌కు దగ్గరగా ఉన్న ఎంఎస్ఎంఈలు, అమ్మకందారులు, ఆర్టిషియన్లను తీసుకురావడంలో సహాయపడనుంది

బెంగళూరు, అక్టోబర్08,2020 ః ఆన్‌లైన్‌లో వృద్ధి చెందుతున్న లక్షలాది మంది నూతన మరియు ప్రస్తుత వినియోగదారుల అవసరాలను తీర్చడంతో పాటుగా లక్షలాది మంది ఎంఎస్ఎంఈలు, విక్రేతలు, ఆర్టిషియన్లు మరియు కిరాణాలకు మార్కెట్ విస్తరణ పరంగా మద్దతునందిస్తూ భారతదేశంలో వృద్ధి చెందిన ఈ–కామర్స్ మార్కెట్ ప్రాంగణం ఫ్లిప్‌కార్ట్ ఇప్పుడు దేశవ్యాప్తంగా తమ సరఫరా చైన్‌ను గణనీయంగా విస్తరించింది. ఈ భారీ మౌలిక వసతుల పెట్టుబడిని భారత్ వినియోగదారులకు పండుగ ఆనందాన్ని తీసుకురావడం లక్ష్యంగా చేశారు. దీనిద్వారా పండుగ సీజన్‌తో పాటుగా బీబీడీ (బిగ్ బిలియన్ డేస్) పండుగ కార్యక్రమ వేళ వినియోగదారులకు ఆనందాన్ని తీసుకురానున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా, ఇది తమ తుది మైలు చేరికను దేశవ్యాప్తంగా 3వేలకు పైగా సదుపాయాలకు విస్తరించడంతో పాటుగా వేగవంతమైన మరియు సమర్ధవంతమైన ఈ–కామర్స్ అనుభవాలను ఈ పండుగ సీజన్‌లో వినియోగదారులకు అందించనుంది. ఈ విస్తరణ ద్వారా చిన్న పట్టణాల నుంచి లక్షలాది మంది విక్రేతలు, ఎంఎస్ఎంఈలు మరియు ఆర్టిషియన్లకు భారతదేశవ్యాప్తంగా వినియోగదారులను ఫ్లిప్‌కార్ట్ యొక్క సరఫరా చైన్ ద్వారా కనెక్ట్ కావడం సాధ్యమవుతుంది.

మొత్తంమీద ఫ్లిప్‌కార్ట్ అదనంగా 3.4మిలియన్ చదరపు అడుగుల ప్రాంగణాన్ని తమ సరఫరా చైన్ ఆస్తులను జోడించింది. వీటిలో ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాలు, మదర్ హబ్స్ మరియు డెలివరీ సెంటర్స్ దేశవ్యాప్తంగా ఉన్నాయి. ఈ భారీ ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాలు దాదాపు 5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండటంతో పాటుగా విక్రేతలు మరియు కొనుగోలుదారుల నడుమ ఉత్పత్తులు మృదువుగా వెళ్లేందుకు భరోసా కలిగిస్తాయి. ఈ ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాలతో పాటుగా మదర్ హబ్స్ లేదా సార్టేషన్ కేంద్రాలు మరియు డెలివరీ కేంద్రాలు దేశవ్యాప్తంగా భారీ సంఖ్యలో

ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధిని సృష్టించగలవు. ఈ జోడింపుతో, ఫ్లిప్‌కార్ట్ కోసం మొత్తం వేర్‌హౌసింగ్ ప్రాంగణం 18 లక్షల చదరపు అడుగులకు చేరింది. దీనితో పాటుగా భాగస్వామ్య బ్రాండ్లకు చెందిన లక్షలాది చదరపు అడుగుల ఎస్సెట్స్ కూడా ఉన్నాయి. ఇది మరింతగా దేశవ్యాప్తంగా 50వేలకు పైగా కిరాణాలను జోడించుకోవడం ద్వారా బలోపేతమైంది. ఈ పండుగ సీజన్‌లో అత్యధిక రవాణాలను నిర్వహించేందుకు ఇవి తోడ్పడతాయి.

అమితేష్ ఝా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఈ కార్ట్ అండ్ మార్కెట్ ప్లేస్, ఫ్లిప్‌కార్ట్ మాట్లాడుతూ ‘‘వినియోగదారులను ఆన్‌లైన్‌లో తీసుకురావడానికి ఎల్లప్పుడూ ఫ్లిప్‌కార్ట్ కట్టుబడి ఉంది మరియు ఈ–కామర్స్ ప్రయోజనాలను అందరికీ సమానంగా పంపిణీ చేసేందుకు భరోసా కలిగిస్తుంది. ఈ మహమ్మారి దేశవ్యాప్తంగా మా సరఫరా చైన్ విస్తరణను వేగవంతం చేసేందుకు మరీ ముఖ్యంగా చిన్న నగరాలకు విస్తరించేందుకు తోడ్పడటంతో పాటుగా ఈ–కామర్స్ సేవలకు వృద్ధి చెందుతున్న డిమాండ్‌ను తీరుస్తుంది. అంతేకాదు, రాబోయే కొద్ది సంవత్సరాలలో ఈ–కామర్స్ రంగ వృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఈ విస్తరణ మాకు లక్షలాది మంది వినియోగదారులను దేశవ్యాప్తంగా లక్షలాది మంది విక్రేతలు, ఆర్టిషియన్లతో వేగవంతంగా, సమర్థవంతమైన రీతిలో అనుసంధానించేందుకు తోడ్పడుతుంది. ఈ పండుగ సీజన్‌లో, ఈ అదనపు ప్రాంగణం మరియు మౌలిక వసతుల పెట్టుబడులు స్థానిక ఉపాధిని సైతం వృద్ధి చేయనున్నాయి. మరీ ముఖ్యంగా లాక్‌డౌన్ కారణంగా తమ సొంత నగరాలు,పట్టణాలకు  చేరుకున్న వారికి తోడ్పడటంతో పాటుగా స్థానిక వ్యాపారాలకు అవకాశాలను సైతం సృష్టించి ఫ్లిప్‌కార్ట్‌తో తమ కార్యకలాపాలను గణనీయంగా వృద్ధి చేసేందుకు సైతం తోడ్పడనున్నాయి’’ అన్నారు.

ఈ విస్తరణ ఫ్లిప్‌కార్ట్ సప్లై చైన్ ఎస్సెట్స్ చిన్న నగరాల్లోని లక్షలాది నూతన వినియోగదారులకు సేవలనందించేందుకు అతి కీలకమైనవి. ఈ–కామర్స్ విలువ మరియు సౌకర్యాన్ని అనుభవించేందుకు వీరు ఆన్‌లైన్‌కు వస్తున్నారు. మెట్రోలతో పాటుగా టియర్ 2, 3 నగరాలు మరియు ఆపైన అంటే లడఖ్, బిష్ణుపూర్ (మణిపూర్), దిమాపూర్ (నాగాలాండ్) లాంటి చోట్ల ఫ్లిప్‌కార్ట్ యొక్క ఉనికిని బలోపేతం చేస్తుంది. అదే సమయంలో స్థానికులకు వేలాది ఉద్యోగాలనూ సృష్టిస్తుంది.  ఈ పండుగ సీజన్‌లో, ఫ్లిప్‌కార్ట్ దాదాపుగా 70వేల ప్రత్యక్ష ఉద్యోగాలను, లక్షలాది పరోక్ష ఉద్యోగాలను భారతదేశ వ్యాప్త సరఫరా చైన్ ద్వారా సృష్టించనుంది.

కోవిడ్ 19 కారణంగా వినియోగదారుల కొనుగోలు ప్రవర్తనలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అంతేకాకుండా ఆన్‌లైన్ వేదికలపై ఉత్పత్తి విభాగాల వ్యాప్తంగా అమ్మకందారులు రావడమూ పెరిగింది. తమ జీవితాల్లో ఈ–కామర్స్ మెరుగైన పాత్ర పోషించాలని కోరుకుంటున్నారు. నిత్యావసరాలు అయినటువంటి కిరాణా మొదలు గ్రూమింగ్ ఉత్పత్తులు,

డబ్ల్యుఎఫ్‌హెచ్ ఫర్నిచర్, హోమ్ అప్లయెన్సెస్ వరకూ ఈ–కామర్స్ ఇప్పుడు వినియోగదారులకు ప్రాధాన్యతా ఎంపికగా నిలువడంతో పాటుగా దేశవ్యాప్తంగా విక్రేతలుకు కూడా ప్రాధాన్యతామార్గంగా మారింది. మహమ్మారికి ముందు మెట్రో నగరాలలో ఈ ధోరణి అధికంగా కనిపించగా, మహమ్మారి వచ్చిన తరువాత టియర్ 2, టియర్ 3 మార్కెట్‌లలో  కూడా ఈ–కామర్స్ పట్ల ఆదరణ పెరిగింది. ఫ్లిప్‌కార్ట్ యొక్క సరఫరా చైన్ విస్తరణ ఈ ప్రాంతాలలో పండుగ సీజన్‌కు ముందు జరుగడం వల్ల వినియోగదారులు, విక్రేతలు, ఆర్టిషియన్లు, ఇతర పర్యావరణ భాగస్వాములకు ప్రయోజనం చేకూరనుంది.

ఈ సరఫరా చైన్ విస్తరణ అనేది పండుగ సీజన్ మరియు బిగ్ బిలియన్ డేస్‌కు ముందు భారీస్థాయిలో ఉపాధి అవకాశాలను సృష్టించాలనే ఫ్లిప్‌కార్ట్ యొక్క లక్ష్యానికనుగుణంగా ఉంది. ఇది ఈ–కామర్స్‌ను మరింత సమ్మిళితంగా మార్చడంతో పాటుగా ఫ్లిప్‌కార్ట్ యొక్క సరఫరా చైన్‌లో విస్తృత శ్రేణిలో మహిళలు పాల్గొనేందుకు సైతం తోడ్పడుతుంది.

ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ గురించి ః

భారతదేశంలో అగ్రశ్రేణి డిజిటల్ కామర్స్ సంస్థలలో  ఒకటి ఫ్లిప్‌కార్ట్ గ్రూప్. దీని గ్రూప్ కంపెనీలలో ఫ్లిప్‌కార్ట్, మింత్రా, ఫోన్‌పే భాగంగా ఉన్నాయి. 2007లో ప్రారంభమైన ఫ్లిప్‌కార్ట్, కోట్లాది మంది వినియోగదారులు, అమ్మకందారులు, చిరు వ్యాపారులను భారతదేశపు ఈ–కామర్స్ విప్లవంలో భాగంగా చేసింది. నమోదిత వినియోగదారుల సంఖ్య 250 మిలియన్లు మరియు 80కు పైగా విభాగాలలో 150 మిలియన్ ఉత్పత్తులను అందిస్తుంది. భారతదేశంలో ఈ–కామర్స్‌ను ప్రజాస్వామ్యీకరించడంలో మా ప్రయత్నాలలో, ప్రాప్యత మరియు స్థోమతను చేరువ చేయడం, వినియోగదారులకు ఆహ్లాదం కలిగించడం, ఈ పర్యావరణ వ్యవస్థలో లక్షలాది ఉద్యోగాలను సృష్టించడం మరియు నవీనతరపు వ్యవస్థాపకులకు మరియు ఎంఎస్‌ఎంఈలకు సాధికారిత కల్పించడం వంటివి పరిశ్రమలో ఎన్నో నూతన ఆవిష్కరణలు చేయడానికి మాకు స్ఫూర్తి కలిగింది. ఇటీవలనే మా నూతన డిజిటల్ మార్కెట్‌ప్లేస్, ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ ప్రారంభించడమన్నది భారతదేశంలో కిరాణాలు మరియు ఎంఎస్‌ఎంఈలు వృద్ధి చెందే వేగాన్ని పెంచడం పట్ల మా నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. క్యాష్ ఆన్ డెలివరీ, నో కాస్ట్ ఈఎంఐ, ఈజీ రిటర్న్స్ వంటి వినియోగదారులకు అనుకూలమైన సేవల ద్వారా ఆన్‌లైన్ షాపింగ్‌ను మరింత అందుబాటులోకి  లక్షలాది మంది భారతీయులకు  ఫ్లిప్‌కార్ట్ తీసుకువచ్చింది. ఆన్‌లైన్ ఫ్యాషన్ మార్కెట్‌లో సుప్రసిద్ధ స్థానంలో ఉన్న మింత్రా  మరియు భారతదేశపు అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న డిజిటల్ చెల్లింపుల ప్లాట్‌ఫామ్ ఫోన్‌పేతో పాటుగా ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్‌తో కలిసి ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ ఇప్పుడు సాంకేతికతతో భారతదేశంలో వాణిజ్యంను మార్చడానికి ప్రయత్నిస్తుంది.